## ప్రజల దరికి పథకాలు

మిడ్జిల్, నవంబర్ 5 : తెలంగాణ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు సుధాబాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల భవన నిర్మాణ కార్మికులు సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నియోజకవర్గం అన్ని అభివృద్ధి చేశారని, మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు రూ.5లక్ష ప్రమాదబీమాతో ఎంతో మంది కుటుంబాలకు అండాగా నిలిచాందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మండల భవన నిర్మాణ కార్మికుల మద్దతు బీఆర్ఎస్‌కే పార్టీ కి అన్ని సంఘాల నాయకులు తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, భవన నిర్మాణ కార్మికుల సంఘం మండలాధ్యక్షుడు శ్రీనివాసులు, రాజునాయక్, రామకృష్ణ, శ్రీనివాసులు, గిరి, వెంకటయ్య, భాస్కర్, గోపాల్, సాయన్న, మల్లేశ్, వెంకటయ్య ఉన్నారు.

## ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

మహబూబ్‌నగర్, నవంబర్ 5 : ప్రతిఒక్కరూ మొక్కలను నాటాలని, మనిషి మనుగడకు వృక్షలు ఎంతో ఉపయోపడుతాయని యూనియన్ బ్యాంక్ రీజియన్ ప్రధాన అధికారి సత్యనారాయణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ విజిలెన్స్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో పాఠశాలలో క్విజ్, వ్యాసరచన, తదితర పోటీలను నిర్వహించామన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. బ్యాంకులు ప్రతిఒక్కరిని ఉన్నత స్థాయికి తీసుకుపోయేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు ఉన్నారు.

# తాగునీళ్లూ ఇవ్వని కాంగ్రెస్

- అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి
- జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల, నవంబర్ 5 : దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కనీసం మంచినీళ్లు ఇవ్వలేకపోయిందని, ఈ ఎన్నికలలో ఒక్క సారిచాన్స్ ఇవ్వండని అ ఏముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం జడ్చర్ల మున్సిపాలిటీ లోని 9వ వార్డు విజయ నగర్ కాలనీలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ ఈ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో ఆడబిడ్డలు రోడ్ల వెంబడి వెళ్లి నీళ్లు తెచ్చుకునే వారన్నారు. నీటి కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత తెలంగాణ ప్రభుత్వ పాలనలో ఆడబిడ్డలు ఇబ్బందులు పడకూడదనే సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ పథకాన్ని తీసుకువచ్చి ఇంటింటికీ మంచినీళ్లను ఇచ్చారు. అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వాదించాలన్నారు. మంచి చేసిన ప్రభుత్వానికే మళ్లి పట్టం కట్టాలని, కారు గుర్తుకు ఓటువేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ మహిళలు, వృద్ధులతో మాట్లాడారు. పింఛన్ సమయానికి వస్తుందా అని అంటూ వృద్ధులను ఆప్యాయంగా పలకరించారు.



జడ్చర్ల : 9వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# లక్ష్మారెడ్డికే మా మద్దతు

- బుడగజంగాల సంఘాల ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానం

జడ్చర్ల, నవంబర్ 5 : తెలంగాణ ప్రభుత్వ ఆవిర్భావం తర్వాత జడ్చర్ల నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో తమకు సముచిత స్థానం కల్పించారని అందుకే ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వెంటనే తా మంతా ఉంటామని ఆయనకే తమ మద్దతు ఉంటుందని బుడగజంగాల సంఘాల ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఆదివారం జడ్చర్ల మున్సిపాలిటీలోని బూరెడ్డిపల్లి వార్డులో బుడగజంగాల సంఘాల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపు కోసం తామంతా పనిచేస్తామని ముక్తకంఠంతో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బీదప్రజల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. బీదలు సంతోషంగా ఉంటేనే బంగారు తెలంగాణ సాధ్యమని అందుచేతనే వారి అభ్యునతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక పథకంతో లబ్ధి చేకుతుందన్నారు. ఈ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను గెలిపించాలని కోరారు.

## మన గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు

బాలానగర్, నవంబర్ 5 : బీఆర్ఎస్ గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదని, రాష్ట్రంలో హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ ఖాయమని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని వైస్ ఎంపీపీ వెంకటాచారితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను అడ్డుకుంటున్న కాంగ్రెస్‌ను రాబోయే ఎన్నికల్లో ప్రజలు తరిమికొట్టాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు వట్టి బూటకమని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని కోరారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన 30 మంది కాంగ్రెస్ నాయకులు వైస్ ఎంపీపీ వెంకటాచారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కల్యాణి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, గిరిజన రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్‌నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ మంజూనాయక్, బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రవిజాదవ్, శంకర్‌నాయక్, వెంకట్రాములుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కిషన్‌నాయక్, గణేశ్‌గౌడ్, సుధాకర్, లింగం పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లే

- జెడ్పీటీసీ కల్యాణి

బాలానగర్, నవంబర్ 5 : తెలంగాణ అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని, కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లేనని జెడ్పీటీసీ కల్యాణి అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దబాయిబావి తండా, గోరిగడ్డతండా, గౌతంపల్లిలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గమనించి కారు గుర్తు ఓటు వేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలుపించాలని కోరారు. అదేవిధంగా మండలంలోని తిరుమలగిరిలో ఏఎంసీ చైర్‌పర్సన్ రజినితో కలిసి డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి ఎన్నిక ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ వెంకటాచారి, గిరిజన రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ నాయక్, జగన్‌నాయక్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, నాయకులు శ్రీధర్‌గౌడ్, నరేందర్, రవిజాదవ్, వెంకట్రాములుగౌడ్, శంకర్‌నాయక్, గణేశ్ గౌడ్, రవికుమార్, సూరి, శంకర్, జగదీశ్, రాఘవేందర్, తిరుపతినాయక్, శివానందరెడ్డి పాల్గొన్నారు.

### రాజాపూర్‌లో..

బాలానగర్(రాజాపూర్), నవంబర్ 5 : నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి పట్టం కట్టాలని బీఆర్ఎస్ మండల నాయకులు అన్నారు. ఆదివారం రాజాపూర్ మండలంలోని మల్లేపల్లిలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా వారు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డికి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.





బాలానగర్: పెద్దబావితండాలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ కల్యాణి, బీఆర్ఎస్ నాయకులు

## లక్ష్మారెడ్డిని గెలిపించుకుందాం

జడ్చర్ల, అక్టోబర్ 5 : జడ్చర్ల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని ఈ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలని జడ్చర్ల మున్సిపాలిటీ లోని 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డితోపాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు 24వ వార్డులోని పద్మావతికాలనీ, రంగరావుతోట, క్లబ్‌రోడ్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి తీసుకువస్తుంటే ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జడ్చర్ల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి, ఈఎల్ఎన్ నర్సింహారావు, కార్మిక విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్, సంతోష్‌నాయక్, సూర్యప్రకాశ్‌రెడ్డి, శ్రీకాంత్, విజయ్‌రెడ్డి, కుమారస్వామి, వెంకటయ్య ఉన్నారు.



జడ్చర్ల : 24వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి

# భారీ మెజార్టీతో గెలిపించాలి



బీఆర్ఎస్‌లో చేరిన సీపీఐ నాయకులు, కార్యకర్తలు

జడ్చర్ల, అక్టోబర్ 5 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై వివిధ పార్టీలు, వివిధ కులసంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. ఆదివారం జడ్చర్ల నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం జడ్చర్ల పట్టణానికి చెందిన బైండ్లకులస్తుల సంఘాల నాయకులు దాదాపు 100 మంది జడ్చర్లలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారంతా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన సీపీఐ నాయకులు ఎస్‌కే. ముజీబ్, మహమ్మూద్‌ఖాన్, షబ్బీర్, ఖలీం, గౌస్, ఖాలేద్, మేరాజ్‌లతోపాటు 40 మంది ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా ఊర్కొండ మండలం జకినాలపల్లికి చెందిన 100 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా జడ్చర్ల మున్సిపాలిటీలోని 14వ వార్డుకు చెందిన 30మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత దేశంలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరెంటు కష్టాలు మరలా మొదలవుతాయన్నారు. వీటన్నింటిని గమనిస్తున్న ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు.